ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 30 నవంబర్ 2024 , పేజీలు 05


# ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాలను 2 జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలలో ప్రజలందరికీ తెలిసే విధంగా కళా యాత్ర నిర్వహించడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి, గృహజ్యోతి, వంట గ్యాస్ రాయితీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉద్యోగాల నియామకాలు, మహిళా శక్తి ఇతర సంక్షేమ పథకాలు, 1 అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే జిల్లా వ్యాప్తంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 19 రోజుల పాటు జిల్లాలోని 114 గ్రామాలు,7మున్సిపాలిటీలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30వ తేదీన మధ్యాహ్నం 3 గం.లకు జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో హైదరాబాద్ నుండి దాదాపు 50 మందితో కూడిన సాంస్కృతిక కళా బృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజా పాలన విజయోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి**

**29 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి జిల్లా అధికారులతో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలన విజయోత్సవాలను డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. డిసెంబరు 1వ తేదీన విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేయాలని, సి. ఎం. కప్ ఆటల పోటీల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2వ తేదీన జిల్లాలో ట్రాన్స్ జెండర్స్ కొరకు క్లినిక్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని, 3వ తేదీన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాలను విద్యుత్ దీప కాంతులతో అలంకరించాలని, వైద్య పరీక్షలు, కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించాలని, పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు, పి.పి.ఈ. ఇట్లు పంపిణీ చేయాలని, మున్సిపల్ పరిధిలో సంవత్సరంలో చేపట్టిన పనుల జాబితా ప్రదర్శించాలని తెలిపారు. 4వ తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో జిల్లాలో గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. 5వ తేదీన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కేంద్రాల వద్ద, 6వ తేదీన జిల్లాలో గృహజ్యోతి ద్వారా జీరో కరెంటు బిల్లులపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 7వ తేదీన మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలలో ప్రజా పాలన విజయోత్సవాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, 8వ తేదీన వివిధ శాఖల ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలని, 9వ తేదీన హైదరాబాద్ లో జరిగే ప్రజా బహిరంగ సభలో జిల్లా నుండి 2 వేల మందిని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి కార్యాలయంలో సంవత్సరం పూర్తయిన సందర్భంగా లోగోలు ఉంచాలని, సంవత్సరంలో సాధించిన లక్ష్యాలు, చేపట్టిన పనుల నివేదికలను శనివారంలోగా శాఖల వారీగా ముఖ్య ప్రణాళిక అధికారికి అందించాలని తెలిపారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మబొజ్జు

**ఉట్నూర్,నవంబర్ 29 ,సూర్య మేజర్ న్యూస్**



ఉట్నూర్ మండలంలోని దంతనపల్లి గ్రామంలో శుక్రవారం నూతన వరి కొనుగోలు కేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అలాగే ప్రభుత్వం వరి పంటకు మద్దతు ధర ఇస్తుందని కావున రైతులు ఎవరు బయట దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే తమపంటలను అమ్మాలని కోరరు . కార్యక్రమములో జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జైవంత్ రావు, ఉట్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు అబ్దుల్ ఖయ్యూం, మహ్మద్ ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడిల్లోని చిన్నారులకు

# మెరుగైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలి

## - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**



అంగన్వాడిల్లోని చిన్నారులకు మెరుగైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో న్యూట్రి గార్డెన్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ న్యూట్రి గార్డెన్స్‌లో పెంచిన ఆకు కూరలు, కూరగాయలను చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందజేయు ఆహార తయారీకి ఉపయోగించాలన్నారు. ప్రతి ఒక్క చిన్నారి, గర్భిణి, బాలింతకి మధ్యాహ్న భోజనం, కోడిగుడ్డు, ఇతర పోషకాలను అందించి రక్తహీనత, ఎదుగుదల లోపం వంటి సమస్యలను నియంత్రించాలని తెలిపారు. చిన్నారులకు క్రమం తప్పకుండా బాలామృతాన్ని అందించాలన్నారు. అంగన్వాడీలలో అందించే మధ్యాహ్నం భోజనానికి నాణ్యమైన సరుకులను మాత్రమే వాడాలని తెలిపారు. వస్తువుల గడువు తేదీ ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. చిన్నారులకు స్వచ్ఛమైన త్రాగునీరుని అందించాలని తెలిపారు. మండలాల వారిగా అంగన్వాడీల్లో నిర్వహిస్తున్న న్యూట్రి గార్డెన్స్, సామ్, మామ్ తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను నమోదు చేసి నివేదికలను అందజేయాలన్నారు. అంగన్వాడీల పరిసరాలలో నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎ సిడిపిఓ నాగలక్ష్మి, సిడిపిఓ లు నాగమణి, సరిత, సరోజిని లు, జిల్లా సమన్వయకర్త నిరంజన్ రెడ్డి, అన్ని మండలాల అంగన్వాడి పర్యవేక్షకులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జైలులోని నిరుపేద నిందితులకు

# బెయిల్ నిమిత్తం కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుంది

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,29నవంబర్,సూర్య మేజర్ న్యూస్ :**



జైలులోని నిరుపేద నిందితులకు బెయిల్ నిమిత్తం కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కమ్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి, లక్షెట్టిపేట సబ్ జైల్ జైలర్ తేజావత్ స్వామి, డి.సి.పి. భాస్కర్ లతో నిరుపేద నిందితుల అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని పూర్ అండర్ ట్రైల్ ప్రిసనర్స్ కొరకు బెయిల్ నిమిత్తం కేంద్రం 40 వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తుందని, నేరం రుజువు కాకుండా అకారణంగా వ్యక్తులను జైలులో ఉంచడం జరుగదని, జిల్లాలో నేరం రుజువు కాబడి శిక్ష అనుభవిస్తున్న వారు లేరని తె లి పా రు . ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రాజేశ్వర్ పాల్గొన్నారు.



### రైతు సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో లబ్ధి పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం రెబ్బెన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, సన్నరకం వడ్లకు





మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అధికంగా ఇస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల-కళాశాల లను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఆహారం తయారీలో వినియోగిస్తున్న నిత్యవసర సరుకులు, కూరగాయలతో పాటు విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సామాగ్రిని వినియోగించాలని తెలిపారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన విద్యార్థులకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించిన నాణ్యమైన విద్యార్థులు అందించడం జరుగుతుందని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, కార్యచరణ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో సేకరించిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రత్యేక అధికారులు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించి జిల్లాలోని అన్ని కుటుంబాల వివరాలను నిర్దిష్ట నమూనాలో పొందుపరిచిన అంశాల ప్రకారం పూర్తి స్థాయిలో సేకరించడం జరిగిందని తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు ప్రతి రోజు వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో చేయాలని, ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా వివరాల నమోదులో శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, రెబ్బెన మండల తహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన తిర్యాణి తాసిల్దార్

**తిర్యాని నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలోని గిన్నెదారి ఆశ్రమ పాఠశాల, సింగపూర్




లోని శాటిలైట్ స్కూలను శుక్రవారం రోజున తిర్యాణి తాసిల్దార్ సూర్య ప్రకాష్, డిప్యూటీ తాసిల్దార్ వంశీకృష్ణ తో కలిసి అకస్మికతనికి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని స్టోర్ రూమ్ తో పాటు, భోజనశాలను భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆదేశానుసారం తిర్యాని తాసిల్దార్ సూర్యప్రకాశను మండల్ ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు గిన్నె దారి బాలికల ఆశ్రమ పాఠశాల తో పాటు సింగపూర్ షార్ట్ లైట్ పాఠశాలను ఆకస్మికతానికి నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలోని వసతులను తెలుసుకుంటూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించినట్టు తెలిపారు. ఆశ్రమం పాఠశాలల తనిఖీలలో వసంతులు లేకున్నా, పరిసరాలు పరిశుభ్రంగా లేనట్టు అయితే సంబంధిత అధికారులపై శాఖపారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్ తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇల్లు పత్తి

**చింతలమానెపల్లి, నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బాబాసాగర్ గ్రామానికి చెందిన గుర్లె ప్రభాకర్ ఇంట్లో నిల్వ ఉన్న 40 క్వింటాళ్ల పత్తి, ఇల్లు శుక్రవారం కరెంట్ షాట్




సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం. షాట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో నిలువ ఉంచిన 40 క్వింటాల్ పత్తితోపాటు ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్గిపాలు కావడంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరుగా రోదిస్తున్నారు. సుమారు 5 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని కుటుంబీకులు లబో దిబోమంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

## జీయర్ గురుకులంలో సివిల్ సర్వీసెస్ ఫౌండేషన్ కోర్స్ ప్రారంభం

**కడెం,నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

సిఎస్బి ఐఏఎస్ అకాడమీ ఫౌండర్ బాలలత మేడం ఆదేశాల మేరకు వారి ఫ్యాకల్టీ నవంబర్ 29, 30 తేదీలలో ఏడవ తరగతి నుండి 10వ తరగతి వరకు అలాగే ఈ సంవత్సరం ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేకమైన సివిల్ సర్వీసెస్ ఫౌండేషన్ కోర్సులపై ఆఫ్లైన్లో శిక్షణ ఇస్తున్నమన్నారు. ఈ



సందర్భంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా ప్రత్యేకమైన ఓరియంటేషన్ ను నిర్వహించారు. వీరు జూలై నెల నుండి వారానికి మూడు తరగతులు ఆన్లైన్లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జీయర్ గురుకులాల ఇంచార్జ్ శాంతారాం స్వామీజీ, ఉపాధ్యాయులు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళు కాలిపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క

**జైనూర్ నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

కొమరంభీం జిల్లా జైనూర్ మండలం సోన్ పటేల్ గూడాకు చెందిన మెస్రం నాగో రావు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణక్క..రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతితో కలిసి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఇంట్లో నిలువ



ఉంచిన పత్తి పంటతో పాటు నిత్యవసర సరుకు పూర్తిగా దగ్ధం కావడంతో ఆర్థిక సహాయం అందించారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూస్తానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మేత విశ్వనాధ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెల్గి ఆశ్రమ పాఠశాలలో ఎంపిడివో తనిఖీలు

**వాంకిడి నవంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వెల్గి గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎంపిడివో ప్రవీణ్ కుమార్ తనిఖీలు నిర్వహించారు. వంట గది, స్టాల్రూమ్, స్నానపు గదులు. డార్మేటరిను పరిశీలించారు. సరుకుల స్టాక్ రిజిస్టర్, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వసతిగృహంలో సమస్యలను తెలుసుకున్నారు. ఆర్వో ప్లాంట్ పని చేయడం లేదని తెలుసుకుని కలెక్టర్కు నివేధిక సమర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దామోదర్, పంచాయతి కార్యదర్శి నితీష్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్

### ... సంపూర్ణ తెలంగాణ కోసం బీ ఆర్ఎస్ పోరాటం

### ... మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు

**ఆసిఫాబాద్, ప్రతినిధి 29 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

పది ఏండ్ల బంగారు పాలనను పది నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే




కోవా లక్ష్మితో కలిసి హాజరయ్యారు. చిల్డ్రన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహంకి పూలమాలవేసి అక్కడినుండి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంపూర్ణ తెలంగాణ సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన తెలంగాణ లోని ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేసిన కెసిఆర్ ను ప్రజలు మర్చిపోరని తెలిపారు. రాష్ట్రం కోసం సాహసపేతమైన నిర్ణయం తీసుకున్న కేసీఆర్ చరిత్ర పుటల్లో కి ఎక్కారని పేర్కొన్నారు. నవంబర్ 29 సువర్ణ అక్షరాలతో రాయబడిన రోజని తెలిపారు.కోవలక్ష్మి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం అయిందని వాటిపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎవరికి భయపడేది లేదని రానున్న స్థానిక సంస్థల్లో సర్పంచులు గా ఎంపిటిసి జడ్పిటిసిల తో పాటు ఎంపీపీ జడ్పీ చైర్మన్ పదవులు బి ఆర్ ఎస్ కైవసం చేసుకుందన్నారు. ప్రజలు ఇప్పటికీ కేసీఆర్ వైపే ఉన్నారని తెలిపారు. ఎ క్కడికి వెళ్లిన గత పాలన బాగుందని ప్రజలు చెబుతున్నట్లు వివరించారు. దీక్షా దివస్ సందర్భంగా ఏర్పాటుచేసిన ధూంధాం కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది. బతుకమ్మ ,తెలంగాణ పాటలపై మహిళలతో కలిసి ఎమ్మెల్యే నృత్యం చేశారు. అంతకుముందు పది సంవత్సరాల పాలన లో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ను స్క్రీన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, కలాం, వెంకన్న ,సలీం, అలీబిన్ హైమద్, కనక యాదవరావు, జగదీష్, శ్రీనివాసరావు, రవి ,శ్రీనివాస్, అన్సార్, సాజిద్, అజయ్ కుమార్,నిసార్, హైమద్, సౌందర్య, కుందారపు శంకరమ్మ, దూర్పదాబాయి, సంగీత , ఉమా జిల్లాలోని పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**నేరడిగొండ నవంబర్28సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ అంగన్ వాడి టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం రోజున మండల కేంద్రంలోని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఆదిలాబాద్ జిల్లాలోని అంగన్ వాడి టీచర్ల ఆయాల సమస్యలను అసెంబ్లీలో గళమెత్తాలని,గుజరాత్ రాష్ట్రం తరహాలో మూడవ,నాల్గవ తరగతి ఉద్యోగులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించాలని, టీచర్లకు గౌరవ వేతనం 26వేలు, ఆయాలకు 13వేలు అందించాలని జిల్లా అంగన్ వాడి టీచర్ల ఆయాల తరపున డిసెంబర్ 9వ తేదీ నుంచి జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించి తప్పకుండా అవకాశానుసరం అసెంబ్లీలో గళమెత్తి ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్లుతానని అన్నారు. ఎమ్మెల్యేకు వినతి పత్రంఇచ్చిన ఎ ా రి ల ో యూనియన్ లీడర్ రాధా అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.



## ఘనంగా సమగ్ర కులగనన చైతన్య సదస్సు ముగింపుసభ

### - మూడు దశాబ్దాల పోరాట ఫలితమే సమగ్ర కుల గణన

### - 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం - బీసీలు యాసించే స్థాయి నుండి శాసించే స్థాయికి రావాలి - జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

**మంచిర్యాల, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

మూడు దశాబ్దాల పోరాట ఫలితమే సమగ్ర కుల గణనని కుల గణన తర్వాత బీసీలకు రాజ్యాధికారం వస్తుందని, 2028 లో బీసీ ముఖ్యమంత్రి ఖాయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు



జాజుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు గత 23 రోజులుగా సమగ్ర కుల గణన సర్వే చైతన్య సదస్సు కొనసాగి శుక్రవారం మంచిరాల ఆర్యవైశ్య భవన్ లో ముగింపు సభను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఊదారి చంద్ర మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు సభ విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు సభకు ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ హాజరై ఆయన బీసీల కుల గణన సమగ్ర సర్వే కోసం ఈనెల 6వ తారీకు నుండి అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు చైతన్య సదస్సును నిర్వహించామని ఆయన తెలిపారు. బీసీల కుల గణన కోసం మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నామని బీసీ కుల గణన జరగాలంటే బీసీ కులాల లెక్కలు తేలాలని బిసి కుల గణన ద్వారా చట్టబద్ధంగా హక్కులు సాధిస్తామని ఆయన పేర్కొన్నారు బీసీలు యాసించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలు అంటే బానిసలు కాదని తమ హక్కుల ద్వారా పాలించే స్థాయికి ఎదగాలని 2028లో బీసీల ఐక్యత చాటాలని పిరికెడు శాతం ఉన్న యలమాలు, రెడ్లు 60 శాతం ఉన్న బీసీలను పరిపాలించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలలో 90 శాతం హైదరాబాద్ కేంద్రంలో 70% మాత్రమే సమగ్ర కులగనన జరిగిందని అక్రమ సంపాదన కలిగిన వారు కులగనులకు సహకరించలేదని కుల గణన జరిగితే అక్రమంగా సంపాదించిన సంపాదన బట్టబయలు అవుతుందనే ఉద్దేశంతో అగ్రవర్ణాల నాయకులు కులగనను అడ్డుకుంటున్నారని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంచార జాతులను గుర్తించి సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించాలని ఎలాంటి ఇల్లు గూడు లేని సంచార జాతులను సమగ్ర సర్వే చేయడానికి మరో ఐదు రోజుల సమయం కేటాయించి పూర్తిస్థాయిలో బీసీ కుల గణన సమగ్ర సర్వే నిర్వహించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్రమ ఆస్తులతో కుల గణనన కు సహకరించని వారిని భారతదేశ నుండి పౌర సభ్యత్వాన్ని తొలగించి దేశం నుండి తరిమి కొట్టాలని ఆయన హెచ్చరించారు. స్వాతంత్రం ఏర్పడినప్పటి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో 28 మంది ముఖ్యమంత్రులు అయ్యారని అందులో ఏ ఒక్కరు కూడా బీసీ ముఖ్యమంత్రి కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కుల గణన సమగ్ర సర్వే ద్వారా%ఎ%బీసీలకు రాజ్యాధికారం చట్టబద్ధంగా వస్తుందని ఆయన తెలిపారు. బీసీలు లేనిదే చరిత్ర లేదని సమాజానికి సంపద తెచ్చేది బీసీ లేనని అటువంటి బీసీలను అగ్రవర్ణాల నాయకులు అనగ తొక్కుతూ రాజ్యమేలుతున్నారని ఇక అగ్రవర్ణాల పాచికలు పారణీయమని ఆయన హెచ్చరించారు. బీసీ విద్యార్థులకు సుమారు 4 వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే మంజూరు చేయాలని లేనియెడల విద్యార్థుల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. అనంతరం సమగ్ర కుల గణన సర్వే చైతన్య సదస్సుకు వచ్చిన జాజుల శ్రీనివాస్ గౌడ్ ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఊదరి చంద్రమోహన్ గౌడ్ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలకంతేశ్వరరావు, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నరేందర్, వివిధ జిల్లాల అధ్యక్షులు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులదే- ఎంఈఓ తోడిశెట్టి పరమేశ్వర్

**సోన్, నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక కళలను వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులదేనని మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బాలసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుండే దేశభక్తి,దైవ భక్తి,నైతిక విలువలు,జీవన




నైపుణ్యాలను పెంపొందించుటకు ఉపాధ్యాయులు శ్రమించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన అభినయ నృత్యాలు,చిట్టి నాటికలు,పల్లె పదాలు, సూక్తులు,పొడుపు కథలు,పద్యాలతో కూడిన సాంస్కృతిక విభావరి అందరినీ ఆకట్టుకున్నాయని అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఉపాధ్యాయుడు రమేష్ బాబు, విజయ వాణి, జ్యోతి, రాధా, శైలజ ,పోషకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను దోచుకుంటున్న దళారులు

### - గ్రామాల్లో విచ్చలవిడిగా అక్రమ కాంటాలు

### - పట్టించుకోని మార్కెట్ అధికారులు

**ఇచ్చోడ నవంబర్ 28 సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రలోని సిరిచేల్మా తదితర గ్రామాల్లో మధ్యదళారులు అక్రమంగా కాంటాలు ఏర్పాటు చేసి, పత్తి రైతులను దళారులు రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని గ్రామాల్లో చిల్లర



కాంటాలు ఏర్పాటు చేసి సిసిఐ నిర్ణయించిన మద్దతు ధరకంటే తేమ పేరుతో ఒక క్వింటాలుకు రెండు నుండి మూడు కిలోల వరకు తక్కువచేసి, మద్దతుధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు.గ్రామాల్లో చిల్లర కాంటాలు నిర్వహించకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నా, యాదేచ్ఛగా ఈ దందా కొనసాగుతుంది. ఇంత తతంగం జరుగుతున్న మార్కెట్ అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామాల్లో అక్రమంగా కాంటాలు నిర్వహిస్తున్న దళారుల పైన తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కౌన్సిల్ సాధారణ సమావేశం

**రామకృష్ణాపూర్, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం మునిసిపాలిటీ చైర్పర్సన్ జంగం కళ అధ్యక్షతన సాదాసీదాగా జరిగింది. కౌన్సిల్ సమావేశంలో 25 అంశాలతో కూడిన ఎజెండాను జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ ప్రదీప్ కుమార్ కౌన్సిల్ సభ్యులందరికీ చదివి వినిపించగా 25 అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు చైర్ పర్సన్ జంగం కళ తెలిపారు. సమావేశంలో మున్సిపాలిటీ కమిషనర్ గద్దె రాజు, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ డి స్వామి, రెవెన్యూ అధికారి సతీష్, ఎంఏఈ అచ్యుత్, టిపిఎస్ రాజకుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య

శనివారం 30 నవంబర్ 2024

## 'దీక్షా దివస్' కు భారీగా
# తరలిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**మందమర్రి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం తలపెట్టిన దీక్షా దివస్ కార్యక్రమానికి పట్టణం, మండలంలోని బీఆర్ఎస్ నాయకులు,



మహిళలు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గం ఇన్చార్జి రాజా రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జె రవీందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయం నుండి గులాబీ దలం బైక్ ర్యాలీ చేపట్టి జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ మంచిర్యాల పార్టీ కార్యాలయంలో జరిగే దీక్షా దివస్ కార్యక్రమానికి ఉత్సాహంగా తరలి వెళ్లారు. ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ రాజరమేష్ మాట్లాడుతూ కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని, తెలంగాణ ఎదుర్కొంటున్న జీవన్మరణ సమస్యలకు స్వరాష్ట్ర సాధనే పరిష్కారమని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చరిత్ర గతినే మార్చి, తెగువ చూపి తెలంగాణా సాధించిన వీరుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరహార దీక్ష ప్రారంభించిన రోజును గుర్తు చేసుకుంటూ తెలంగాణ వ్యాప్తంగా నేడు టిఆర్ఎస్ పార్టీ దీక్ష దివస్ నిర్వహిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాలు ఉదృతం చేస్తామని స్పష్టం చేశారు. దీక్షా దివస్ కు తరలిన వారిలో బీఆర్ఎస్ పట్టణ, మండల సీనియర్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ లోక్ ఆదాలత్ ను
# విజయవంతం చేయండి

**బోథ్, నవంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**
డిసెంబర్ 14 న నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ ను విజయవంతం చేయాలనీ బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా బోథ్ కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు పోలీసు అధికారులు బ్యాంకు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ సివిల్ బ్యాంకు కేసులను తప్పకుండ ఎక్కువ మొత్తంలో పరిష్కారం అయ్యేట్టు చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిపి శ్రీధర్ ఏజిపి పంద్రం శంకర్ న్యాయవాదులు కే సుభాష్ రూపేందర్ సింగ్ హరీష్ దమ్మాపాల్ విజయ్ కుమార్ జమీర్ రాజు బోథ్ ఇచ్చోడా బజారహత్నూర్ పోలీసు అధికారులు బ్యాంకు కోర్టు పిసి లు పాల్గొన్నారు.

## సహకార సంఘంలో రైతు పండుగ

**నెరడిగొండ నవంబర్29సూర్య మేజర్ న్యూస్ :**
రైతు పండుగను విజయవంతం చేయాలని పీఏసీఎస్ సీఈఓ నాగ భూషణ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తూ ఈ నెల తేదీ 28 నుండి 30 వరకు నిర్వహిస్తున్న రైతు పండుగలో భాగంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రం పీఏసీఎస్ సిఈఓ నాగ భూషణ్ ఆధ్వర్యంలో రైతు పండుగని ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు అందిన సంక్షేమ ఫలాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం రైతులు పాల్గొన్నారు.

# నిర్మాణాత్మక సమీక్షా సమావేశం

- కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకం
- జీఎం దేవేందర్

**మందమర్రి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**
సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర




చాలా కీలకమైనదని, సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఏరియా జీఎం జిదేవేందర్ తెలిపారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శు క్రవారం జి దేవేందర్ అధ్యక్షతన కార్మిక గుర్తింపు సంఘం ఏఐటియూసి యూనియన్ తో సింగరేణి కార్మికుల పలు సమస్యలపై మొదటి నిర్మాణాత్మక (స్ట్రక్చర్) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఇప్పటి వరకు సింగరేణి సంస్థకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. మందమర్రి ఏరియాలోని మహిళా ఉద్యోగినిల విషయంలో వారికి సంబంధించిన వసతులను పూర్తిస్థాయిలో అందించడానికి తగు జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఎండి అబ్దుల్ ఖాదీర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐఈడి రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే
## కఠిన చర్యలు తప్పవు

**భైంసా టౌన్,నవంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైన కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ రెగ్యులర్ పరీక్షలలో కాపీ కి పాల్పడుతున్న ఇద్దరు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య మాల్ ప్రాక్టీస్ కిందబుక్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కాపీకి పాల్పడకుండ కష్టపడి చదివి పరీక్షలు రాయలన్నారు.మాస్ కాపీకి పాల్పడితే పరీక్షల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోబడతాయని,అంతేకాకుండా తమ తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరీక్షలను విద్యార్థులు సొంతంగా రాసి ఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాల్లో స్లేట్ ఎక్స్ లెన్స్ పాఠశాల విద్యార్థుల ఘనవిజయం

**జన్నారం, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ వారి సహకారంతో 2024 నవంబర్లో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాల్లో జన్నారంలోని స్లేట్ ఎక్స్ లెన్స్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక పోటీలు 8, 9, 10వ తరగతి విద్యార్థుల సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రం అలాగే సమకాలిన శాస్త్ర సాంకేతిక అంశాలపై నిర్వహించబడ్డాయని పాఠశాల ప్రిన్సిపాల్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21న జరిగిన పోటీలలో స్లెట్ స్కూల్ విద్యార్థులు ఎర్ర అక్షిత్, అఙ్మీన్, షేక్ ప్రథమ స్థానాలను సాధించి తమ ప్రతిభను ప్రదర్శించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈనెల 28న జరిగిన జిల్లా స్థాయి పోటీలలో సైతం ఈ ముగ్గురు తమ అద్భుత ప్రతిభతో మరోసారి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా 2024 డిసెంబర్ 14, 15, 16 తేదీలలో అదిలాబాదులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో హాజరుకానున్నారని తెలిపారు, పైన తెలిపిన ముగ్గురు విద్యార్థులను స్లేట్ స్కూల్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అభినందించారు.

## పులి దాడిలో మహిళ మృతి

**కాగజ్నగర్ ,నవంబర్29,సూర్య మేజర్ న్యూస్**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని నజ్రుల్ నగర్ గ్రామపంచాయతీలో శుక్రవారం తెల్లవారుజామున పెద్దపులి దాడి చేయడంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..



కాగజ్నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లె లక్ష్మి (21) తెల్లవారుజామున నజ్రుల్ నగర్ లోని 11 నెంబర్ లో గల పొలంలో పత్తి ఏరడానికి కూలీ గా వచ్చి పత్తి ఏరుతుండగా ఒక్కసారిగా పెద్ద పులి దాడి చేసింది. దీంతో అక్కడే ఉన్న తోటి కూలీలు కేకలు వేయగా పులి సమీప అడవిలోకి పారిపోయింది. వెంటనే తోటి కూలీలు తీవ్ర గాయాలతో ఉన్న మోర్లె లక్ష్మిని స్థానిక కాగజ్ నగర్ లోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఇదిలా ఉండగా మోర్లె లక్ష్మి మృతదేహాన్ని కాగజ్నగర్ ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం ముందు తీసుకెళ్ళి మృతురాలి బంధువులు ధర్నా చేపట్టగా పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్థులు వచ్చి మద్దతు పలికారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, కన్జర్ వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శాంతారామ్, జిల్లా ఫారెస్ట్ అధికారి నీరజ్ టిబ్రేవాల్ తదితరులు చేరుకొని ధర్నా చేస్తున్న కుటుంబీకులను హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు.

## విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్ష

**నిర్మల్ నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత ప్రతిభ పరీక్షను




నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పరీక్షలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

## విద్యార్థులతో కలిసి
# భోజనం చేసిన ఎమ్మార్వో

**జన్నారం, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం మురిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎమ్ ఆర్ వో రాజ మనోహర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. స్థానిక ఎంఈఓ విజయ్ కుమార్ తో కలిసి పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మార్వో రాజమనోహర్ రెడ్డి భోజనం చేశారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం అజయ్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.



## స్వయం సహాయక సంఘ సభ్యులకు రుణబీమా

బోథ్, నవంబర్, 29,సూర్య మేజర్ న్యూస్

స్వయం సహాయక సంఘ సభ్యులకు రుణబీమా ప్రమాద బీమా ప్రభుత్వ వరం సంఘంలో ఉన్న సభ్యులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని బూత్ ఏపిఎం మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రుణబీమా ప్రమాద బీమా ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుంది. రుణబీమా రెండు లక్షలు ప్రమాద బీమా 10 లక్షలు మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గొప్ప వరం. మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా సామాజికంగా మహిళలను చిన్నచూపు సమాజంలో చూడకుండా వారికి కూడా బడా వ్యాపారులుగా స్వయం కృషితో తల ఎత్తుకొని తిరిగేలా మహిళలను కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చాలని ఉద్దేశంతో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 14/03/2024/తేదీ నుంచి పై రెండు బీమా పథకాలను అమల్లోనికి తీసుకొని వచ్చింది ఈ భీమా యొక్క లక్ష్యం అని అన్నారు.స్వయం సహాయక సంఘంలో సభ్యురాలై ఉండి రూపాయలు రెండు లక్షల వరకు బ్యాంక్ గ్రామ సంఘం నుంచి సిఐఎఫ్ రెండు లక్షల వరకు అప్పు పొంది ఆమె సహజ మరణం పొందితే ఆమెపై ఉన్నటువంటి ఈ అప్పుని ప్రభుత్వమే అప్పు కడుతుంది. ఈ అప్పు కట్టాలంటే. సంఘం సభ్యురాళ్లకు సంబంధించిన ఆధార్ కార్డు. మరణ ధృవీకరణ పత్రము. ఆమె ఉన్న సంఘము యొక్క సంఘం సభ్యుల 80 శాతం సభ్యులతో తీర్మానం గ్రామ సంఘం 80% సభ్యులతో తీర్మానం. సంఘం సభ్యురాలు అప్పు తీసుకొని ఆమె చనిపోయే వరకు కట్టిన అప్పు వివరాల కోసం సంఘం పొదుపు ఖాతా లోన్ ఖాతా స్టేట్మెంట్ చూసి ఆమె ఎంత ఎంత అప్పు తీసుకున్నది ఆ అప్పు యొక్క లెక్కలను కరెక్ట్ గా చేసి తీర్మానంలో రాసి ఆ తీర్మానం కాఫీని ఏపీఎం లాగిన్ లో రిజిస్ట్రేషన్ చేసి సంబంధిత డాక్యుమెంట్స్ ని అప్లోడ్ చేయాలిని తెలిపారు. అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ సరియైన ఉంటే ఆమె కట్టవలసినటువంటి అప్పు పూర్తిగా ప్రభుత్వమే అప్పుని భరిస్తుంది ఇది రుణ భీమా పథకం యొక్క ఉద్దేశం అని తెలిపారు. ప్రమాద బీమా స్వయం సహాయక సంఘంలో ఉండి ఆమె బ్యాంకు నుంచి ఎటువంటి అప్పులు తీసుకున్న తీసుకోకపోయినా కేవలం సంఘంలో సభ్యురాలి ఉండి ప్రమాదవశాత్తు ఉదాహరణకు పిడుగు పడి విద్యుత్ షాక్ తో పాముకాటుతో ప్రకృతి వైపరీత్యాలు వల్ల అగ్ని ప్రమాదం తదిత ప్రమాదం వల్ల సంఘంలో ఉన్న సభ్యురాలు ఎవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందితే అ సంఘ సభ్యురాల మృతికి గల కారణాలకు సంబంధించినటువంటి డాక్యుమెంట్స్ ఆధార్ కార్డు పాన్ కార్డ్ డెత్ సర్టిఫికేట్ ఆమె సంఘంలో ఉన్న సభ్యురాలు తీర్మానం గ్రామ సంఘం సభ్యుల తీర్మానం పై రెండు తీర్మానాలు 80% సభ్యుల సంతకాలతో ఉండాలి ఆమె పొదుపు అకౌంట్ ఖాతా లోన్ అకౌంట్ ఖాతా పోస్ట్ మార్టం రిపోర్ట్ ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఫైనల్ రిపోర్ట్ ని సబ్మిట్ చేయాలి. పై సర్టిఫికెట్లన్నీ మండల సమాఖ్య ఏపిఎం లాగిన్ లో రిజిస్ట్రేషన్ చేసి అప్లోడ్ చేయడం జరుగుతుంది. ఈ డాక్యుమెంట్స్ అన్ని సక్రమంగా ఉంటే వెంటనే ప్రభుత్వం చనిపోయిన సంఘం సభ్యురాలు వారసులకు 10 లక్షల రూపాయలను వారి నామిని అకౌంట్లో జమ చేస్తుంది. ఒకవేళ ప్రమాదవశాత్తు సంఘంలోని సభ్యురాలు ప్రాణాలతో బయటపడి జీవచ్చం లాగా మంచానికి పరిమితం అవుతాయి ఆమెకు అయిదు లక్షల రూపాయలు వరకు ప్రమాద భీమను ప్రభుత్వం చెల్లిస్తుంది. ఆ డబ్బులను ఆమె యొక్క వ్యక్తిగతలో ఖాతాలో జమ చేస్తుంది ఇది ప్రమాద బీమా పథకం ఉద్దేశము కాబట్టి 18 నుంచి 59 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి మహిళ సంఘంలో చేరాలని ప్రభుత్వం పదేపదే ఆదేశాలను జారీ చేస్తుంది ఈనెల 14 నుంచి 14 నుంచి డిసెంబర్ 9 వరకు మహిళా వారోత్సవాల్లో భాగంగా ప్రతి మహిళ సంఘంలో చేరితే పై లాభాలు వారికి కూడా వర్తిస్తాయి. సంఘం బయట ఉన్న మహిళలందరూ సంఘంలో చేరండి ప్రభుత్వం ప్రకటించిన రుణబీమా ప్రమాద భీమను పొందాలని సద్వినియోగం చేసుకోవాలని అధికారులను మహిళలను కోరుతున్నారు. ఈ భీమా అవకాశం 13/4/2025/మాత్రమే ఉంటుంది. తదుపరి ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాలపై ఆధారపడి ఉంటుంది. అని తెలిపారు. ఎవరైనా సంఘంలో ఉన్న సభ్యురాలు మీ మీ గ్రామాలలో చనిపోతే మీ గ్రామ సంఘాల సమావేశాలు బలోపేతం కోసం పనిచేసే వివో మీ క్లస్టర్ సిసిని సంప్రదించండి. వారు అందుబాటులో లేకపోతే మండల స్థాయిలో మండల సమాఖ్యలో పని చేసే ఏటీఎం ని సంప్రదించండి. మీ సందేహాలను నివృత్తి చేయడానికి ఈ ముగ్గురు పనిచేస్తారు. ఇప్పటివరకు సంఘంలో చేరకుండా బయట ఉన్న మహిళలు అందరూ సంఘంలో చేరి ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలలో భాగ్యస్వామ్యం కావాలని అధికారులు మహిళలని కోరుతున్నారు.

## బాబాసాగర్ ఎస్సీ బాలుర హాస్టల్ ను సందర్శించిన ఎమ్మార్వో

**చింతలమానేపల్లి, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బాబాసాగర్ ఎస్సీ బాలుర హాస్టల్ను శుక్రవారం తాసిల్దార్ మునవర్ షరీఫ్ సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బాలుల పాఠశాలలో వంటలు చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. బియ్యం, పప్పులు, కూరగాయలు మొదటగా శు భ్రపరిచాకే వంటలు ప్రారంభించాలని తెలిపారు. మంచినీళ్ళు, మరుగుదొడ్లు, విద్యార్థుల అటెండెన్స్ పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయండి

**లోకేశ్వరం,నవంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ లోని పేరెడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన సభను మాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముధోల్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రే కోరారు.లోకేశ్వరం మండల కేంద్రంలో శుక్రవారం పోస్టర్లు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం చేపట్టే ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ సభ్యులు తాలుక నాయకులు గంగాధర్ జాదే,గిరిధర్ జంగ్ మే,రాజారం,లోకేశ్వరం మండల అధ్యక్షులు ఎం.ఆంజనేయులు,గౌరవ అధ్యక్షులు దండే రమేష్,మండల కమిటీ సభ్యులు రాజు,ఎర్రన్న, మధుకర్,శ్రీనివాస్,శంకర్,యూత్ సభ్యులు శ్రీధర్,ప్రవీణ్ ,రాజు,సూర్య కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్-కుబీర్ మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజన్న

**కుబీర్,నవంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అపర భగీరథుని వలె పని చేశారని కుబీర్ మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజన్న తెలిపారు.శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో "దీక్ష దివాస్"కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. అంతేకాకుండా "తెలంగాణ వచ్చుడో–కెసిఆర్ సచ్చుడో" అనే వైఖరితో ప్రాణాలకు తెగించి కెసిఆర్ నిరాహార దీక్ష చేయడం వల్లే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తుకారం ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**ఉట్నూర్ నవంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి సమాజంలో మొదటి ఐఏఎస్ అధికారి మడావి తుకారం వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ గ్రామంలో ఉన్న ఆయన విగ్రహం విగ్రహానికి రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆత్రం సుగుణ తదితరులు నివాళి అర్పించారు. ఈసందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. దట్టమైన అడవి ప్రాంతంలోని గ్రామంలో జన్మించిన తుకారాం కష్టపడి ఉన్నయ స్తానానికి ఏడిగారన్నారు . ఆయనా ఎప్పుడు ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి పాటుపడేవారన్నారు. కవున యువత వారిని ఆదర్శంగా తీసుకోని జీవితంలో ఉన్నంతగా ఏడగాలని కోరారు. కార్యక్రమములో అధికారులు ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో ఏసీబీ రెయిడ్

**నిర్మల్ నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్లో ఉన్న ల్యాండ్ అండ్ సర్వే కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జూనియర్ అసిస్టెంట్ జగదీశ్, అటెండర్ ప్రశాంత్ పట్టుబడ్డారు. నిర్మల్ పట్టణంలోని బుధవార్పేటకు చెందిన సల్ల హరీశ్ తమ భూమికి సంబంధించి సేత్వార్ కోసం కార్యాలయానికి వచ్చాడు. అయితే సేత్వార్ ఇచ్చేందుకు జూనియర్ అసిస్టెంట్ జగదీశ్ రూ.10 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో రూ.10 వేలు జగదీశ్, అటెండర్ ప్రశాంత్ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.




## బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ లను సన్మానించుకున్న తోటి సిబ్బంది

**రామకృష్ణాపూర్, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో తమ అందరితో కలిసి మెలిసి పనిచేసి విధి నిర్వహణలో భాగంగా బదిలీపై వెళ్తున్న నలుగురు హెడ్ కానిస్టేబుల్ లను శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో తోటి సిబ్బంది ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న తమ తోటి పోలీస్ మిత్రులు ఎల్లప్పుడూ అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ, పట్టణ ప్రజల అభిమానం పొందారు అని అన్నారు, సందర్భంగా బదిలీ పై వెళ్తున్న వారిని శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రాజశేఖర్, పోలీస్ స్టేషన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు పండుగను విజయవంతం చేయండి..బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి

**బోథ్, నవంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పథకాలు, ప్రజా విజయోత్సవాలలో భాగంగా రైతు పండుగను విజయవంతం చేయాలని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి పిలుపునిచ్చారు రాష్ట్రంలో ఒకపక్క ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉన్న 54,280 కోట్ల రూపాయలతో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు, ధాన్యం కొనుగోలుకు బోనస్, వరదల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 10000 రూపాయలు, రైతు రుణమాఫీ, నూతన మార్గదర్శకాలతో రైతు భరోసా పథకాన్ని అమలు చేయడానికి పూనుకుందని అందులో భాగంగానే నేడు పెండింగ్ లో ఉన్న మరో మూడు లక్షల మంది రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తున్న సందర్భంలో అన్ని మూడు రోజులపాటు గ్రామాలలో రైతు పండుగ నిర్వహించాలని కోరారు త్వరలోనే క్లస్టర్ల వారిగా ఆదర్శ రైతులను ఎంపిక చేసి రైతులకు మరింత శాస్త్రీయమైన పంట ఉత్పాదకతను నేర్పుతామని, నాణ్యమైన విత్తనాలు దిగుబడులను సాధించి దేశానికే తలమానికంగా తెలంగాణ రైతు సంఘం నిలబడే విధంగా చర్యలు సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని రకాలుగా ఆదుకొని ప్రజా ఆమోదయోగ్య పాలన అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, భోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ విటల్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ పరిశీలించిన జనరల్ మేనేజర్

**శ్రీరాంపూర్, నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

కార్పొరేట్ జనరల్ మేనేజర్ సి హెచ్ పి తిరుమల్ రావు, శ్రీరాంపూర్ ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ టి శ్రీనివాస్ కలిసి శుక్రవారం శ్రీరాంపూర్ ఉపరితల గని ని, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ను పరిశీలించినారు.ఈ సందర్భంగా కార్పొరేట్ జనరల్ మేనేజర్ సిహెచ్ పిఎస్ తిరుమల్ రావు, శ్రీరాంపూర్ ఉపరితల గనిలో కొత్తగా 3400 డ్రై హెడ్ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. దీని ద్వారా ఉపరితల గని నుండి బొగ్గు రవాణా సులభతరం అవుతుందని, దీనిని ఉపయోగించుకోవాలని, అలాగే ఉపరితల గనిలో సైజర్, 6000 సర్ఫేస్ బంకర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్లో పనిచేస్తున్న ఉద్యోగుల రక్షణ, ఉద్యోగులు తప్పనిసరిగా రక్షణ పరికరాలు ధరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీఎం సిహెచ్ పిఎస్ కేశవరావు, డీజీఎం సిహెచ్ పి చంద్ర లింగం, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి దివ్యాంగుల పోటీలో

## విజేతలుగా నిర్మల్ వాసులు

**నిర్మల్ నవంబర్ 29, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడల్లో నిర్మల్ జిల్లా దివ్యాంగులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నెల 22న నిర్మల్లోని అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించగా జూనియర్ సీనియర్ విభాగాల్లో గెలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల హైదరాబాద్ గచ్చిబౌలిలో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించగా షాట్ పుట్లో ముఖేశ్, చెస్లో దేవ్ బాయ్, ట్రై సైకిల్ విభాగంలో రాకేశ్ మొదటి బహుమతి, చెస్లో ఆనందరావు రెండో బహుమతి సాధించారు.

